తన జీవితాన్ని
చీకటి చేసిన
అతన్ని
ఆమె క్షమించిందా?

విపుల
కథ

# క్షమయా ధరిత్రి

డాక్టరంటే ప్రాణం పోసేవాడే కాని ప్రాణం తీసేవాడు కాదు. డాక్టరన్నవాడు ఎట్టి క్లిష్ట పరిస్థితుల్లోనైనా మానవత్వం కోల్పోలేదు. అంతటి బలహీన మనస్తత్వం ఉన్నవాడు అసలు డాక్టరేకాదు. కాలేదు.

కట్టుకున్న భర్తను దూరంచేసి, ఆఖరికి తన బ్రతుకులో ఒకే ఒక ఆశాకిరణంగా మిగిలిన తన కన్న కొడుకును తన కళ్ళముందే సజీవ సమాధిచేసి తన బ్రతుకులో ఆరని చిచ్చురగిల్చి తనని మోడుగా మార్చిన ఆ పరిస్థితుల్లో ఆ కన్నతల్లి మనసు ఎంత క్షోభకు గురవుతుందో ఎవరైనా ఊహించడానికైనా సాహసించగలరా! అయినా కాలానికి ఎదురీది ధైర్యంగా మనోస్థైర్యం కోల్పోక డాక్టర్‌గానిల్చి ప్రజలకు తను చేయగల్గిన సేవ చేస్తుంది డాక్టర్ ప్రభావతి.

* * *

అప్పుడు సమయం తెల్లవారుజామున 5 గంటలు అవుతుంది. డాక్టర్ ప్రభావతి గాఢనిద్రలో వుంది.

అదే పనిగా మ్రోగుతున్న ఫోనుని విసుగ్గా అందుకొంది.

"డాక్టర్ ఒక అర్జంట్ కేసు వచ్చింది డాక్టర్... దగ్గర కారు బోల్తాపడిపోయింది. అందులో ఉన్న ఒకే ఒక్క మనిషి. అతనికి చాలా సీరియస్‌గా వుంది. మీరు అర్జంటుగా రావాలి డాక్టర్" నర్సు కంగారుగా, అంటున్న మాటలతో ప్రభావతి నిద్ర మత్తు కాస్తా వదిలిపోయింది.

"ఆ వస్తున్నా! ఇప్పుడే వచ్చేస్తున్నాను" రిసీవర్ హుక్‌మీద పెట్టేసి గభాలున బెడ్ మీద నుండి లేచింది.



డాక్టర్ ప్రభావతి హాస్పిటల్‌కి వెళ్ళేసరికి ఆ ఆవరణ అంతా హాహాకారాలతో, ఏడుపులతో, అరుపులతో. నానా హంగామాగా వుంది.

ఆమెకి ఆ వాతావరణం ఎప్పుడూ అలవాటే కాబట్టి మామూలుగానే లోపలికి నడిచింది.

హడావుడిగా ఎమర్జెన్సీ వార్డులోకి అడు

గుపెట్టింది.

జూనియర్ డాక్టర్స్ ఇద్దరూ, నర్సులు ఇద్దరూ నిలబడి పరీక్షిస్తున్న పేషెంట్ దగ్గరకు నడిచింది.

ఆ పేషంట్‌కైతే అసలెక్కడా ఖాళీలేకుండా వళ్ళంతా కట్లతో నిండిపోయింది. అతని కండిషన్ చాలా సీరియస్‌గా వుంది. పల్స్ చాలా వీక్‌గా వుంది. బ్లడ్ చాలా పోయినట్లుంది. మనిషి చాలా వీక్‌గా కూడా వున్నాడు.

గాజు పెంకులన్నీ అతని శరీరమంతా గుచ్చుకుని పోయాయి.

ఎంత డాక్టర్స్ అయినా ఒక్కొక్కసారి మనసుని కదిలించే దృశ్యాన్ని చూడవల్సి వస్తుంది. ఆ పేషంట్ పరిస్థితి చూస్తే ఎంతటి కఠినాత్ములైనా హృదయం ద్రవించే లా వుంది.

చేయవలసిన దంతా పూర్తిచేసుకొని ఇంటికిచేరేసరికి మధ్యాహ్నం రెండుగంటలు దాటింది.

ఏదో నౌకరు వండిపెట్టింది తిని నడుం వాల్చింది. ఎంతసేపటికీ నిద్రపట్టక ఏదో పాత మెడికల్ జర్నల్ తీసి తిరగేయసాగింది

అందులోనుండి ఫొటో ఒకటి జారి పడింది. అది ఆమె భర్త శేఖర్, కొడుకు మురళిల ఫొటో. దానిని చూడగానే పాత జ్ఞాపకాలు ఒక్కసారిగా విజృంభించాయి.

ఒక కిరాతకుడి అకృత్యానికి తన కళ్ళముందే బలైపోయిన శేఖర్, తనను ప్రాణానికి మిన్నగా ప్రేమించిన భర్త, తమ ప్రేమకు ప్రతిఫలం మురళి తన కన్న కొడుకు హృదయ విదారకమైన అరుపులు గుర్తుకు రాగానే మనసంతా మళ్ళీ బాధాకరంగా తయారైంది ప్రభావతి పరిస్థితి. హృదయం పిండినట్లయింది.

'తన బ్రతుకులో ఇలా నిప్పులు పోసిన ఆ దుర్మార్గుడు ఎప్పుడైనా తన కళ్ళబడితే వాడిని నిలువునా ఏ కండకాకండ చీల్చిపారేసి అతనిని నామరూపాలు లేకుండా చేస్తేగాని తన మనసులో మండే మంటలు చల్లారవు. అసలా దుర్మార్గుడు బ్రతికే వున్నాడా! వుండే వుంటాడు. అలాంటి దుర్మార్గులు నిండు నూరేళ్ళు బ్రతుకుతారు. వుండివుంటే ఎప్పటికైనా ఈ జీవిత ప్రయాణంలో తారసపడకపోతాడా! అప్పటివరకు తను ఇలాగే బ్రతకాలి. మొండిగా బ్రతకాలి.

ఒక్కొక్కసారి ఈ ఒంటరితనం, ఈ జీవితం చూస్తూ వుంటే చాలా విసుగ్గా, బాధగా అనిపిస్తుంటుంది ఆమెకు. ఇంకా ఏం మిగిలిందని తను బ్రతకాలి. ఎవరి కోసం ఈ బ్రతుకు అనిపిస్తుంటుంది ఆమెకు ఒక్కోసారి. దానికి సమాధానంగా బోసినవ్వులతో వెన్నెలలు కురిపిస్తూ ముక్కుపచ్చలారని పసికందులు తను స్థాపించిన అనాథ శరణాలయాల్లోని పసికందులు, మాకు నీ అవసరం కావాలి. తప్పదు. మా కోసం నీలాంటి కరుణామూర్తులు కావాలి అంటూ రోగులు తన కళ్ళముందు నిల్చుంటారు. అవును. నిజమే. వాళ్ళకోసమే తను బ్రతుకుతున్నది. ఆ పసిపాపల్లో అన్యాయంగా బలైపోయిన తన రక్తం పంచుకుపుట్టిన తన చిన్నారి మురళినే చూసుకుంటుంది.

కల్లాకపటం తెలియని ఆ పసి మొహాల్లో దేముడే కనిపిస్తుంటాడు. 'ప్రతి జీవికి వాళ్ళ

వాళ్ళ జీవితానికి ఏదో ఒక అర్థం ఉంటుంది. అలా లేని పక్షంలో ఆ దయామయుడికి వాళ్ళను సృష్టించే అవసరం ఏముంది? అనేవాడు శేఖర్. అతనవే మాటలు అప్పట్లో అంతగా పట్టించుకొని ఆలోచించకపోయినా ఇప్పుడనిపిస్తూ ఉంటుంది తనకు. నిజంగా శేఖర్ అనే మాటల్లో ఎంత అర్థముంది. అందుకే తను ఇలా బ్రతికి ఉన్నది. అలా అనుకోగానే మనసుకి తృప్తిగా, హాయిగా అన్పించసాగింది.

ఆమెకు ఇలా ప్రతిరోజూ కొద్దిసేపు ఎలాగో తీరిక చేసుకొని భర్తనూ, కొడుకునూ తలుచుకుంటూ వారి జ్ఞాపకాలలో కొద్దిసేపు తనను తను మర్చిపోతుంటుంది. ఆ మరిచిపోవడంలో ఆమెంతో సేదతీరినట్లుంటుంది.


ఆ మరురోజు మామూలుగానే హాస్పిటల్‌కి వెళ్ళింది. ఎక్కువగా గాయాలు తగిలి, రక్తం చాలా నష్టపోయి, ఇంకా స్పృహ రాకుండా అలానే పడివున్నాడు ఆ బెడ్ మీద రోగి మాత్రం.

అతని బెడ్ దగ్గర అప్రయత్నంగా ఆగిపోయి అతని పల్స్ చూసింది. చాలా వీక్‌గా కొట్టుకుంటుంది. అప్పటికి అతనికి ఎక్కించిన గ్లూకోజ్ బాటిల్స్ నాలుగు. ఇంకా స్పృహరాలేదు. చేయవలసిన విధులన్నీ నర్సుకి చెప్పి, అతనికి స్పృహవస్తే తనకు వచ్చిచెప్పమని మిగిలిన వార్డులకేసి బయలుదేరింది.

అన్ని వార్డులలోనూ రౌండ్స్ ముగించుకొని వచ్చేసరికి అవుట్ పేషంట్స్ ఎదురుచూస్తూ కూర్చున్నారు.

వాళ్ళనందర్నీ పరీక్షించి మందులు వ్రాసిచ్చి వాళ్ళను పంపివేసింది. ఇంటి దగ్గర్నుండి నౌకరు కారియర్‌లో భోజనం తెచ్చాడు. అప్పుడుగాని గుర్తుకురాలేదు ఆమెకు ఆకలౌతున్నట్లు. ఆకలి మీద ఆత్రంగా తిన్నది. తినడమైతే తింటుందిగానీ పాపం ఆమె ఏం తింటుందో ఆమెకే తెలియదు.

తరువాత కొద్దిసేపు విశ్రాంతి తీసుకుం



ది. మెడికల్ జర్నల్స్ తిరగేస్తూ. ఇంతలో నర్సు ఆదరాబాదరాగా పరుగెత్తుకొచ్చింది.

"డాక్టర్! డాక్టర్! ఆ పేషంట్‌కి తెలివివచ్చింది. మెల్లగా మూలుగుతున్నాడు' నర్సు కంఠంలో ఆదుర్దా.

అది విన్న వెంటనే చేతిలోని పుస్తకం అక్కడే పడేసి "వస్తున్నా పద!" అంటూ నర్సు వెనకాలే గబగబా దారితీసింది.,

డాక్టర్ ప్రభావతి, ఆమెను వెంటబెట్టు కొచ్చిన నర్సు అక్కడికి చేరేసరికి ఆ బెడ్‌మీది పేషంట్ మెల్లగా కదులుతూ, సన్నగా మూలుగుతూ ఏదో తనలో తను అనుకుంటున్నాడు. అప్పుడు పరీక్షగా చూసిం ది అతని ముఖంలోకి. ఆ ముఖం చూస్తున్న కొద్దీ ఆమెకు ఏదో స్ఫురణకు రాసాగింది. ఎవరో గుర్తుకురాసాగారు. ఆ ముఖాన్ని చూస్తున్న కొద్దీ అతనిని ఎక్కడో చూసినట్లు నిపిస్తుంది.

కొద్దిసేపటి తరువాత మెల్లగా కళ్ళు తెరిచాడు అతను. అతనెక్కడున్నాడో అతని కి పూర్తిగా తెలీడంలేదు. అతను కనుబొమ్మ లు ముడివేసిన విధానములో ప్రశ్నార్థకం స్పష్టంగా గోచరిస్తుంది. దానికెవరూ మా ట్లాడలేదు. అక్కడున్న రోగులనూ, నర్సుల నూ చూస్తుంటే తానెక్కడున్నదీ అతనికి మెల్లమెల్లగా అర్థమవసాగింది. అర్థమైన తరు వాత నెమ్మది స్వరాన ఎదురుగా నిల్చున్న నర్సును అడిగాడు.

"నేనెక్కడున్నాను. నాకేమైంది" స్వరం నూతిలో నుండి వస్తున్నట్లుగా వుంది.

"మీరు వస్తున్న కారుకు యాక్సిడెంట్ అయింది. చూసిన వాళ్ళు తీసుకొచ్చి ఇక్కడ చేర్చారు" నర్సు చెప్పింది.

అతని కళ్ళు మెల్లగా నర్సు ప్రక్కగా నిల్చున్న ప్రభావతివైపు తిరిగాయి. మొదట చూడగానే ఆ చూపులలో నిశ్చలత వుంది. ఆమెని చూడగానే స్థిరంగా మారసాగాయి అతని చూపులు. అతని చూపులే చెబుతున్నా యి అతనిలోని కంగారుని, కలవరపాటుని.

ఆ చూపుల్ని చూస్తూనే స్థాణువైపోయిం ది ప్రభావతి. అవును... అవే కళ్ళు. అవే చూపులు. ఎర్రగా మండుతున్న అగ్నిగోళా ల్లా, ఎదుటి మనిషిని భయభ్రాంతుల్ని చేసి, కర్కశత్వాన్ని, క్రూరత్వాన్ని నిండుగా వున్న ఆ కళ్ళను తాను ఈ జన్మలోనే మరిచిపోలే దేమో. ఎంత నిదురలోనైనా, కలలోనైనా అవి తనను వెంటాడుతూనే వుంటాయి.

ఆమెని చూస్తూనే కలవరంగా చూసిన ఆ చూపులు క్రమేణా మళ్ళీ మూతలు పడ్డాయి. మళ్ళీ అపస్మారకంలోకి వెళ్ళిపో యాడు ఆ వ్యక్తి. నిరాసక్తంగా, తన కర్తవ్యంలో భాగంగా అతని పల్స్‌ని చూసింది డాక్టర్ ప్రభావతి. లాభంలేదు. ఆపరేషన్ చేయాల్సిందే.

గబగబ ప్రక్కనున్న సిస్టర్‌కి చేయాల్సిన దంతా చెప్పి గబగబ తన రూంకి వచ్చి మంచం మీద పడిపోయింది రోదిస్తూ.

ఏమిటిది? ఇంకా ఏం మిగిలిందీ జీవితం లో. ఇంకా ఏం కావాలని రాసిపెట్టాడు ఆ విధాత తన బ్రతుకులో.

బాగా గడ్డం పెరిగిపోయి, ఆ కళ్ళు లోతుకుపోయి, ముఖంలో అప్పటి గాంభీర్యం అహం లేకపోవడం మూలంగా తను గుర్తించలేదు. కాని గుర్తించిన తరువాత అక్కడ... తన జీవితాన్ని పువ్వులా నలిపేసి

న ఆ కిరాతకుడి ఎదుట నిల్చుండలేకపోయింది.

ఎవరివల్లనైతే తన బ్రతుకు నాశనమైందో, ఎవరి వల్లనైతే తన మూరేళ్ళ జీవితాన్ని, తన పసుపుకుంకుమను, తన కన్నకొడుకును పోగొట్టుకుందో, ఎవరైతే తన జీవితాన్ని కాలరాశారో అతనే తన ఎదుటకు వచ్చాడు. ఏం చేయాలి? ఏది తనకిప్పుడు కర్తవ్యం.

తన జీవితాన్ని కాలరాచిన ఆ దుర్మార్గుడి ● డాక్టరుగా ప్రాణం పోయడమా!

పగ, ప్రతీకారంతో బ్రతుకుతున్న ఒక మనిషిగా ప్రాణం తీయడమా?

నో... నో... ఏమిటిది? ఎందుకు ఇలా ఆలోచిస్తుంది? తన మనసేమిటి ఇలాగౌతుంది.

ఏ దుర్మార్గుడు తన కళ్ళబడితే అతనిని ఏ కండకాకండ, ఏ కీలుకాకీలు విరిచి, నరికి, నాశనము చేసి తన పగ, కక్ష తీర్చుకొని తన వారి ఆత్మకు శాంతి చేకూర్చుదామనుకున్నదో అది నెరవేరే తరుణం తన కాళ్ళ దగ్గరకు వచ్చింది. కాని ఈ సమయంలో తనెందుకు ఆ విధంగా ఆలోచించలేకపోతుంది.

ఇన్నాళ్ళూ తను అనుకున్నది ఎందుకు సాధించకూడదు? ఎందుకిలా ఆ విషయంలో తను అశక్తురాలౌతుంది. అంటే తనకు అది పూర్తిగా మనస్సాక్షిగా సమ్మతం కాదా!

ఏమిటి తనకీ పరీక్ష? భగవాన్! ఎందుకు నన్నిలా ఏడిపిస్తూ, నువ్వు ఆనందిస్తున్నావు? నేనేమి చేయాలి?

నాకు కర్తవ్యాన్ని బోధించు! అంటూ పిచ్చిగా రోదిస్తూ ఉండిపోయింది.

ఈ భారతదేశంలో, ఒక హిందూ సాంప్రదాయానికి మారుపేరైన ఒక ఏకాకి జీవి డాక్టర్ ప్రభావతి.

ఆ సమయంలో ఆమె గుండెల్లో ఎన్ని అగ్ని పర్వతాలు బ్రద్దలౌతున్నాయో, ఎంత లావా ఆమె మనసులో ఉద్భవిస్తుందో ఊహకు అందలేదు.

ఆ నీచుడి దుర్మార్గాలకి, దుష్కార్యాలకి బలైపోయిన వారిలో తనే కాదు. తనలాంటి అభాగినులెందరో, తమూ, తనతోపాటు ఆ వూరిలోని వారు కూడా ఆ దుర్మార్గుడి అకృత్యాలకు ఏదోవిధంగా బలైపోయిన వారే.



## కష్టం

"నా భర్తకు కొత్త తేలికైన పని ఇప్పించండి సార్!" జైలువార్డెన్‌తో అంది ఓ ముద్దాయి భార్య.

"నీ భర్త పగలు పెద్దగా పనేమీ చేయడంలేదే?" బదులిచ్చాడు వార్డెన్.

"రాత్రిపూట కష్టపడుతూ గదిలో పెద్ద సొరంగం తవ్వుతున్నానని చెప్పాడే నాతో!" అమాయకంగా అంది ఆ భార్యామణి.

—జోకర్ (హైదరాబాద్)

అలాంటి దుర్మార్గుడిని బ్రతికించడమా బ్రతికించి ఇంకా కొందరి జీవితాలను నాశనం చేయడానికి తను అవకాశం ఇచ్చిన ట్లు కాదా! కాని... కాని... తను డాక్టరు.

డాక్టరుగా తనకు ప్రాణం పోయడమేకా ని, ప్రాణం తీయడమంటే తెలియదు. డాక్టరుగా తను ఎట్టి పరిస్థితుల్లోనూ మానవ త్వం కోల్పోకూడదు. కోల్పోదు. కోల్పోలే దు కూడా!

అంతటి బలహీన మనస్తత్వం కాదు తనది. అది తన వృత్తికి విరుద్ధం కూడా. అయినా... ఛీ... ఛీ... ఏమిటి తనకిలాంటి ఆలోచనలు వస్తున్నాయి. ఇలాంటి ఆలోచన లు తన వృత్తి ధర్మానికే సిగ్గుచేటు.

తన వృత్తికి తలవంపులు తెచ్చేపని తను ఎన్నడూ చేయదు. అంతే... స్థిరనిశ్చయం తో కళ్ళు తుడుచుకొని లేచింది.

* * *

ఆపరేషన్ జరిగిన ఆరుగంటలకి స్పృహ వచ్చింది అతనికి. కళ్ళు తెరవగానే తనకు కావల్సిన వ్యక్తికోసం వెదికాయి ఆ కళ్ళు. కాని ఆ వ్యక్తి దర్శనం మాత్రం కాలేదు.

తర్వాత మెల్లగా మాట్లాడగలిగే శక్తి వచ్చిన తరువాత కనబడిన నర్సు నల్లా అడిగి బ్రతిమాలి తెలుసుకున్నాడు వివరాలు.

తెలుసుకున్న తర్వాత ఆశ్చర్యపోయాడు. ఇది తను ఊహించనిది.

తనను ఏ వ్యక్తి కాపాడిందో, ఆ వ్యక్తి ప్రాణానికి ప్రాణంగా ప్రేమించిన ఆమె భర్తనూ, కన్న కొడుకునూ ఆమె కళ్ళెదుటే క్రూరంగా హింసించి చంపాడు తను. కేవలం ఆమె తనకు దక్కలేదన్న కక్షతో ఆమె జీవితాన్ని నరకప్రాయం చేసాడు.

అలాంటి దుర్మార్గపు పనులకు అలవాటుప డిన తనకు అవన్నీ తప్పుగా తోచలేదు.

తనకున్న డబ్బూ, పలుకుబడితో చట్టం నుండి తప్పించుకోగలిగాడు. కాని విధి అనే చట్టం నుండి మాత్రం తప్పించుకోలేకపో యాడు.

కాని... కాని... ఒకవిధంగా ఆమె జీవితాన్ని నాశనం చేసిన తనను క్షమించి తనకు ప్రాణదానం చేసింది ఆమె. డాక్టరుగా తనకు ఊపిరిపోసింది ఆ దేవత.

అవును నిజంగా ఆమె దేవతే. తన కళ్ళు తెరిపించిన దేవతామూర్తి ఆమె.

తనుచేసిన పాపాలు ఒక్కటొక్కటే కళ్ళముందు కనిపిస్తుంటే "అయ్యో తననిం కా ఎందుకు బ్రతికించాడు ఆ దేముడు.

తనెన్ని పాపాలు చేసాడు. దుర్మార్గాలు చేసాడు. తనకింకా ఈ లోకంలో బ్రతికే అర్హత ఉందా! నో... నో..." కుమిలిపోతూ తలను మంచానికేసి కొట్టుకుంటున్న అతన్ని ఆపడం అక్కడున్న ఎవరి తరమూ కాలేదు.

అక్కడ జరుగుతున్నదంతా డాక్టరు ప్రభావతికి రిపోర్టు చేయడంతో డ్యూటీ డాక్టరుగా ఆవిడకి రాక తప్పలేదు— అతని ఎదుటకు.

"ఏమిటిది? ఎందుకిలా చేస్తున్నారు. ఆపరేషన్ జరిగి కొన్ని గంటలే అయింది. మీరుచేస్తున్న ఈ పని ఎంత ప్రమాదమో తెలుసా!" అతన్ని వారిస్తూ అన్నది.

ఆమెని చూస్తూనే విలవిలలాడిపోయింది

అతని హృదయం.

పశ్చాత్తాపంతో కుమిలిపోతున్నాడు అతను.

"డాక్టర్! నన్ను మీరు ఎందుకు బ్రతికించారు డాక్టర్. నేను... నేను దుర్మార్గుడ్ని. రాక్షసుడ్ని. మీ జీవితాన్ని చీకటిమయం చేసాను. ఈ చేతుల్తో మీ... అయ్యో... నేనెంత పాపిని. నన్ను చంపేయండి డాక్టర్. మీ ఉదారాన్ని, మంచితనాన్ని భరించలేకున్నాను. మీ మంచితనంతో నన్ను బ్రతికించి నా నా గత జీవితం నన్ను మనిషిగా బ్రతకనీయదు డాక్టర్. నన్ను చంపేయండి డాక్టర్"

పశ్చాత్తాపంతో కుమిలిపోతున్న అతన్ని చూస్తుంటే ప్రభావతి కళ్ళనిండుగా నీరూరింది. తను డాక్టరుగా నెరవేర్చిన కర్తవ్య ఫలితం అతనిలోని ఈ మార్పు అని తెలుసుకున్న ఆవిడ హృదయం ఆనందించింది.

"చూడండి! మీరిలా బాధపడకూడదు. అసలు మీరు ఎక్కువ మాట్లాడి, అలసట చెందకూడదు. మనిషి తనుచేసిన తప్పు తాను తెలుసుకొని పశ్చాత్తాపంతో కుమిలిపోయేదానికి మించిన శిక్ష ఇంకేదీ లేదు. ఊర్కోండి. విశ్రాంతి తీసుకోండి. ఇంకొక వారంలో మిమ్మల్ని డిశ్చార్జ్ చేస్తాము. అప్పుడు మీరు వెళ్ళొచ్చు"

ఆమె చేతుల్ని పట్టుకొని తన కళ్ళ కద్దుకొంటూ దీనంగా రోదించసాగాడు అతను.

ఒక్కక్షణం నిశ్చేష్టురాలైంది ఆమె.

అతనిలోని ఈ మార్పు ఆమెని నిజంగా సంతోషపరిచింది. అతనిలోని పశ్చాత్తాపం ఆర్తిగా ఆమె చేతుల్ని పట్టుకొని కళ్ళ కద్దుకుంటున్న ఆ తీరులోనే స్పష్టమౌతుంది

తన మూలంగా దుర్మార్గుడు, దుష్టుడు, ఎందరి జీవితాలనో నాశనం చేసిన ఒక రాక్షసుడు. అతనిలో ఇంతమార్పు వచ్చిందంటే ఆనందంతో ఆమెలోని స్త్రీత్వం అతన్ని



## గోవిందుడి కేశ సంపద

రోజురోజుకీ ఏడుకొండలవాడి హుండీ ఆదాయం పెరిగిపోతోంది! హుండీనే కాదు— ఆయనకు సమర్పించుకొనే జుట్టు మీద కూడా ప్రతి సంవత్సరం రాబడి పెరుగుతూనే ఉంది. ఈ సంవత్సరం జుట్టు వేలం ద్వారా కోటీ ఇరవై లక్షల రూపాయలు లభించాయట వెంకటేశ్వరస్వామికి!

కిందటి సంవత్సరంకంటే... ఇరవై రెండు లక్షల రూపాయలు ఈ సంవత్సరం ఎక్కువగా వచ్చాయట! ఈ సంవత్సరం కిలో జుట్టుకు ఆరువందల రూపాయల దాకా వేలం పాట పెరిగిందట! దీనిని బయట కిలో 650 రూపాయలకు అమ్ముతారట! అంతా ఏడుకొండలవాడి లీల!

—జూపిటర్


క్షమించేట్లు చేసింది.

"చూడండి. మీలో ఈ మార్పు నిజంగా సంతోషించదగ్గదే. మీవల్ల ఎందరి జీవితాలో నాశనమైనాయని మీరు బాధపడ్తున్నారు.అది నిజమే. కాని మనిషిగా మారిన మీరు ఈ సమాజానికి మేలుచేసే పన్లెన్నో చేయవచ్చు. మీకున్న డబ్బును ఎందరి జీవితాలో ఉద్ధరించేందుకు ఉపయోగించవచ్చు! మీలోని మార్పు నిజమే అయితే సమాజంలో ఒక మంచి వ్యక్తిగా అవకాశమున్న మనిషిగా మీరు సమాజానికి చేయాల్సిందెంతో వుంది. ఆ విధంగా మీరుచేసిన పాపాల్ని ప్రక్షాళన చేస్కోండి" మెల్లగానే అయినా మృదు గంభీరంగా చెబుతున్న ఆమెను తృప్తిగా, సంతోషంగా చూడసాగాడు మనిషిగా మారిన ఆ మనిషి.

"అవును. డాక్టర్. మీరు చెప్పినట్లే చేస్తాను. నేను చేసిన పాపాలకు పరిష్కారం దొరికింది డాక్టర్. మీరు చెప్పినట్లుగానే నాకు చేతనైనంత ఈ సమాజానికి ఇకనుండీ సేవచేస్తాను. డాక్టర్... కాని... మీరు మాత్రం నన్ను క్షమించరూ!" దీనంగా అంటున్న అతని వంక చిరునవ్వుతో చూస్తూ అతని భుజాన్ని మెల్లగా తట్టి బయటకు నడిచింది డాక్టర్ ప్రభావతి.

ఆమె వెళ్ళిన వైపే చూస్తున్న అతనికి ఆమె డాక్టర్ ప్రభావతిలా కనుపించలేదు. తనకు కర్తవ్యం బోధించిన శాంతిదూతగా కనిపించింది.

*



డిజైన్: ఆర్.సత్యవతి (మద్రాస్)